## 12న నల్సార్ స్నాతకోత్సవం

**సుప్రీంకోర్టు సిజి, సిఎం రాక**

**శామీర్‌పేట, జూలై 10, ప్రభాతవార్త :** ఈ నెల 12వ తేదీన శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవ కార్యక్రమం జరుగుతున్నందున దీనికి ముఖ్య అతిథిగా భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషన్ రామకృష్ణగవాయ్, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, రాష్ట్ర హైకోర్టు (తాత్కాలిక)ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ చాన్సలర్ జస్టిస్ సుజయ్‌పాల్ విచ్చేస్తున్నట్లు నల్సార్ అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 12న ఉదయం 10.30గంటలకు శామీర్‌పేట నల్సార్ లా యూనివర్సిటీలో 22వ స్నాతకోత్సవ కార్యక్రమం జరగనున్నందున దీనికి సంబంధించి అధికార యంత్రాంగం, నల్సార్ అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. దీనిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నరసింహా గౌరవ అతిథిలుగా పాల్గొంటారని చెప్పారు. నల్సార్‌లో న్యాయవిద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ, పిజి పట్టా సర్టిఫికెట్స్‌ను అతిథులు అందజేయనున్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

దేశ రక్షణ నిధికి రూ.2లక్షల విరాళం

అంగన్‌వాడీకి మరమ్మతులు
ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

రక్తదాతలే ప్రాణ దాతలు
ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

విద్యుదాఘాతంతో గోమాత మృతి

4



# వానమ్మా నీ జాడేదమ్మా?

అడుగంటిన కోటపల్లి జలాశయం

**వర్షాభావ పరిస్థితులతో రైతన్నలు కలవరం**

**ఇన్‌ఫ్లో రాక జలకళ తప్పిన రిజర్వాయర్లు**

**రోజు రోజుకు అడుగంటున్న ప్రాజెక్టులు**

**ఇప్పటికే డెడ్ స్టోరేజీకి చేరువకు చేరిన వైనం**

**కోటపల్లి ప్రాజెక్టులో తొమ్మిది అడుగులు మాత్రమే ఉన్న నీటి మట్టం**

**9200 ఎకరాల ఆయకట్టులో దిగుబడి ప్రశ్నార్థకం**

**లఖ్నాపూర్, జుంటుపల్లి, మోమిన్‌పేట, కొంశెట్టిపల్లి, అల్లాపూర్, జినుగుర్తి ప్రాజెక్టుల పరిస్థితీ ఇంతే..**

**భారీ వర్షాలు పడితేనే సాగు నీటికి దిక్కంటున్న అన్నదాతలు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం, జూరాల ప్రాజెక్టులకు జలకళ ఉట్టి పడుతుండగా జిల్లాలోని మధ్యతరహా ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లో రాక వెలవెలబోతున్నాయి. వర్షాకాలం మొదలై నెలరోజులు అయినా వరదలు లేక ప్రాజెక్టులు కళావిహీనంగా మారాయి. నిరుడు జూలై మాసాంతం నాటికి భారీవర్షాలకు జలాశయాలన్నీ పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకున్న విషయం తెలిసిందే. వికా రాబాద్ జిల్లాలో ధారూరు, పెద్దేముల్ మండలాల సరిహద్దుల్లో నిర్మించిన కోటపల్లి మధ్యతరహా ప్రాజెక్టులో రోజు రోజుకు జలాలు అడుగంటుతున్నాయి. ఇప్పటికే డెడ్ స్టోరేజీకి చేరువలో ఉందని అధికారులు చెబుతున్నారు. 9200 ఎకరాల ఆయకట్టు భూములు గల కోటపల్లి ప్రాజెక్టులో 24 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం ఉండగా.. ప్రస్తుత నీటిమట్టం 9 అడుగులు మాత్రమే ఉండటం గమనార్హం. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే ప్రాజెక్టు అలుగెత్తుతుందని రైతులు ఎదురుచూస్తున్నారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు కింద రెండు పంటలు వేసుకోవాలి. కానీ వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రతియేటా యాసంగి పంటలే పండిస్తున్నారు. అందులో వరి, వేరుశనగ పంటలకే రైతులు మొగ్గు చూపుతున్నారు. మోమిన్‌పేట, మర్పల్లి, బంట్వారం ఎగువప్రాంతాల్లో భారీ వర్షాలు పడితేనే కోటపల్లి ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో పెరుగుతుంది. ఇదే కాకుండా పరిగి మండలం లఖ్నాపూర్ మధ్యతరహా ప్రాజెక్టు, యాలాల మండలం జుంటుపల్లి, మోమిన్‌పేట మధ్యతరహా ప్రాజెక్టులకు కూడా నీరు చేరడం లేదు. జిల్లాలో ఇవి కాకుండా కొంశెట్టిపల్లి, అల్లాపూర్, జినుగుర్తి చిన్ననీటి ప్రాజెక్టులకూ నీరు చేరలేదు. జిల్లాలో భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి అనుకూలంగా లేనందున మధ్య తరహా ప్రాజెక్టులే దిక్కుగా మారాయి. తెలుగు రాష్ట్రాలలో నీటిపారుదల ద్వారా 44 శాతం భూములను తడుపుతుండగా జిల్లాలో కేవలం 9 శాతమే పండిస్తున్నారు. మిగిలిన పంటలన్నీ వర్షాధారితంగా పండిస్తున్నారు.



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

## ప్యాచ్ వర్క్‌లతో సరిపెట్టొద్దు

**పూర్తిగా పాడైతే కొత్త రోడ్లను నిర్మించండి**

**రహదారులనూ విస్తరించాలి**

**రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆదేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 10, ప్రభాతవార్త :** రహదారుల్లో చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించటమే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ రాధికగుప్తా సూచించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. జిల్లాలోని సమస్యాత్మకమైన మరమ్మతులు అవసరమైన రోడ్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గత సమావేశంలోని సమస్యలను ఎంత వరకు మిగతా 2లో

### ఇకవైసీ ఉంటేనే

## వచ్చే నెల రేషన్

**వంద శాతం పూర్తి చేయాల్సిందే**

**రేషన్ కార్డుదారులకు డీలర్లు సహకరించాలి**

**మేడ్చల్ కలెక్టర్ ఆదేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 10, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో రేషన్‌కార్డు లబ్ధిదారులు అందరు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వేలిముద్ర సహాయంతో వందశాతం ఈ-కెవైసీ పూర్తి చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 5,37,810 రేషన్‌కార్డులు దఉన్నట్లు, వీటిలో 18 లక్షల 65 వేల 353మందికిగాను ఇప్పటి వరకు 13 లక్షల 19 వేల 111మంది (70.72శాతం) మాత్రమే ఈకెవైసీ పూర్తి చేసుకున్నారని చెప్పారు. మిగతా 5 లక్షల 46 వేల 242 మంది (29.28శాతం) ఈకెవైసీ పూర్తి చేసుకోవాల్సి ఉందని అన్నారు.

జిల్లాలోని మిగిలిన 5,46,242 రేషన్‌కార్డు లబ్ధిదారులు ఐదు సంవత్సరాల వయసూ పూర్తి చేసుకున్న వారు సెప్టెంబరు నెలకు సంబంధించి తన తదుపరి రేషన్ పొందుటకు వెంటనే జూలై, ఆగస్టు నెలల్లో వారి నివాస ప్రాంతంలో అందు బాటులో ఉన్న రేషన్ షాపులకు వెళ్లి ఈ కెవైసీ తప్పక పూర్తి చేసుకోవాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు ఈ కెవైసీ నుంచి మినహింపు ఉందన్నారు. రేషన్‌షాపు డీలర్లు కూడ రేషన్‌షాపులను తెరిచి ఉంచి ఈ కెవైసీ పూర్తి చేయటానికి సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు.



### హత్య కేసులో ముగ్గురికి

## జీవిత ఖైదు

**భూ వివాదంపై బావ, బావ మరుదుల మధ్య గొడవ**

**పొలం పనులు చేసుకుంటుండగా శ్రీనివాస్‌తోపాటు అతని తండ్రిపైన నిందితుల దాడి**

**అక్కడికక్కడే మృతి చెందిన శ్రీనివాస్**

**పదేళ్ల తర్వాత తీర్పు వెల్లడించిన సెషన్స్ జడ్జి**

**వివరాలు వెల్లడించిన ఎస్పీ నారాయణరెడ్డి**

**వికారాబాద్, జులై 10, ప్రభాతవార్త :** నేరానికి శిక్ష పడింది. ఓ హత్య కేసులో ముగ్గురు నింధితులకు జీవిత ఖైదు శిక్షను న్యాయమూర్తి విధించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి వెల్లడించారు. 2015 సంవత్సరంలో పరిగి పోలీస్ స్టేషన్‌లో హత్యా యత్నం కింద నమోదైన కేసులో ముగ్గురు నిందితులకు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి గురువారం నిందితులకు ఒక్కొకరికి జీవిత ఖైదు రూ.3 వేలు, 2 వేలు జరిమానా, 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో మిగతా 2లో





సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, పాత్రికేయ సంఘాల నాయకులు

## ఖచ్చితంగా ప్రశ్నిస్తాం

**తప్పులు చేస్తే మీడియా ఊరుకోదు**

**రౌండ్ టేబుల్ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నేతల స్పష్టీకరణ**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 10 :** షాద్‌నగర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నాగులపల్లి రోడ్డులో గల సాయిరాజా ఫంక్షన్ హాల్‌లో ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్, నరేష్, నరసింహ్మారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్థన్ రెడ్డిలతో పాటు వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ, సీపీఎం, సీపీఐ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మిగతా 2లో

# కన్న వారికి కాళ్లు కడిగి...

**గురు పౌర్ణమి వేళ అత్వెల్లి చిన్నారుల ఆదర్శం**

**మొదటి గురువులు తల్లిదండ్రులే**

**విద్యార్థుల భక్తి శ్రద్ధలు అభినందనీయం**

**మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్**

**మేడ్చల్, జూలై 10, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి తల్లిదండ్రులే మొదటి గురువులని, వారి పట్ల గౌరవభావంగా ఉండాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి గ్రామంలోని నారెడ్డి నందారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు పౌర్ణమ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల నిర్వాహకులు నారెడ్డి నందారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లిదండ్రుల పట్ల భక్తి, గౌరవాలను చాటుకుంటూ వారి పాదాలకు పూజలు చేసి, పాదాలు కడిగి కృతజ్ఞతను వ్యక్తపరిచారు. ఈ మహత్తర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్టమొదటి గురువులు తల్లిదండ్రులు. గురువుల జ్ఞానానికి ప్రాణం పోసేది, జీవితాన్ని ప్రసాదించేది తల్లిదండ్రులే. వారి త్యాగాలు, ప్రేమ వెలకట్టలేనివని అన్నారు. ఈ రోజు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేయడం, వారిని గురువులుగా పూజించడం నిజంగా అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలతో సమాజంలో విలువలను పెంపొందిస్తుందని కొనియాడారు. తల్లిదండ్రుల ఆశీస్సులతో వారి సంతానం జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి దోహదపడతాయని ఆయన నొక్కి చెప్పారు. గురువు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అకాక్షించారు. ఈ తరం పిల్లలు బాగు పడితే రేపటి దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. పేద పిల్లలే గొప్పగా చదువుకునే అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులను ఉన్నతులుగా మార్చే భాద్యత ఉపాధ్యాయుల చేతిలోనె ఉందన్నారు. పిల్లలు తల్లిదండ్రుల పట్ల గౌరవంగా మిగతా 2లో



గురు పౌర్ణమి సందర్భంగా పాఠశాలకు వచ్చిన తల్లితండ్రుల కాళ్లు కడుగుతున్న విద్యార్థులు

**కన్నుల పండువగా పెరుగు బసంతోత్సవం**

**అనంత పద్మనాభ స్వామి ఉత్సవాలకు భారీగా తరలి వచ్చిన భక్తులు**

**పట్టు వస్త్రాలు సమర్పించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్**

## హుషారుగా పద్మనాభుడి జాతర

**వికారాబాద్, జులై 10, ప్రభాతవార్త :** అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆషాఢ మాస చిన్న జాతర ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన పెరుగు బసంతోత్సవం గురువారం కన్నుల పండుగగా జరిగింది. స్వామివారిని ఆలయ వీధుల్లో ఊరేగించారు. ఈ ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఎంతో కోలాహలంగా ఆలయ వీధులు కనిపించాయి. తదనంతరం ఆలయ ఆవరణలో ఉన్న ధ్వజ స్థంభంపై ఆలయ సిబ్బంది పెరుగు బుడ్డిని ఉంచి పగుల గొట్టారు. వేడకను చూసేందుకు అధిక సంఖ్యలో చుట్టూర మిగతా 2లో



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న స్పీకర్

## మెనూ ప్రకారం చిన్నారులకు భోజనం

**కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం**

**గొట్టి ముక్కులలో అంగన్వాడి, హైస్కూల్‌లోల తనిఖీలు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 10, ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ మిగతా 2లో



విద్యార్థిని ప్రతిభను పరిశీలిస్తున్న కలెక్టర్

## ఆయుర్వేదంతోనే నయం : డాక్టర్ ఇందిరా



**యాచారం,జులై 10, ప్రభాతవార్త :** ప్రాచీనం వైద్యమైన ఆయుర్వేదంతోనే సంపూర్ణ వైద్యం అందించవచ్చని డాక్టర్ ఇందిరా తెలిపారు. గురువారం యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో నజ్దిక్ సింగారం ఆయుర్వేద వైద్యాధికారినీ డాక్టర్ ఇందిరా ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి రోగులు విచ్చేసి వైద్య సేవలను అందుకున్నారు. ఈ సందర్భంగాడాక్టర్ఇందిరామాట్లాడుతూ..భారతదేశంప్రాచీన ఆయుర్వేదమైన వైద్యం సర్వరోగనివారిణి ఔషధాలు గల వైద్యమని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పూర్వ వైభవం రావాలని కోరారు. వైద్యం వాణిజ్యం కాకుండా ప్రభుత్వ అందించే ఉచిత ఆయుర్వేద వైద్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించి ఆయుర్వేదం పైవిస్తృత ప్రచారంచేస్తూ ఆధునికపద్ధతుల రూపంలోవైద్యం అందించేందుకు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు.గ్రామకార్యదర్శి శ్రీనివాస్, కరోబార్ మహేందర్,అటెండర్దార రాములు,గ్రామస్తులు కొంగళ్ళ మల్లారెడ్డి, సామ సత్తయ్య, సామజంగయ్య, నర్రే పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**కడ్తాల్, జూలై 10, ప్రభాతవార్త:**కడ్తాల్ మండల పరిధిలోని మద్యల కుంట తండాలో దేవుల నాయక్ చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌గురువారంవారికుటుంబ సభ్యులను పరామర్శించి 5000,రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎంపిటిసిలు గోపాల్,వసంత, చంద్రమోళి, లక్ష్మీమినరసింహారెడ్డి,కృష్ణనాయక్‌లు ఉన్నారు

## విజయవంతమైన రౌండ్ టేబుల్ సమావేశం

**ధన్యవాదాలు తెలిపిన ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు**

**షాద్‌నగర్,ప్రభాతవార్త,జులై10:** షాద్‌నగర్ పట్టణం కేంద్రంలోని సాయిరాజా ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతమైనట్లు ఫెడరేషన్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు జె.రాఘవేందర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి నరేష్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, మేధావులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు జర్నలిస్టులకు, మీడియా రంగానికి ధైర్యాన్ని, ఉత్సాహాన్ని కల్పిస్తాయని తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, ప్రజాసంఘాలు, మహిళా నాయకురాలకు ఫెడరేషన్ తరుపున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పార్టీ పటిష్టానికి గ్రామ గ్రామాన కమిటీలు

**డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీమ్ రెడ్డి**



**కుల్కచర్ల,జులై10,ప్రభాతవార్త :** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో నూతన కార్యవర్గాన్ని ఎ న్నుకున్నారు. రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎర్రగుళ్ల సత్తయ్య, యువజన విభాగం అధ్యక్షులుగా పళ్ళ నరసింహులు ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో నుతన అధ్యక్షులు కార్యవర్గాన్ని ఎ న్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు మృతి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి జూలై 10, ప్రభాతవార్త:**తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావు పల్లి గ్రామానికి చెందిన బండ గళ్ళ రామంజమ్మ అనే వృద్ధురాలు గురు వారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ మండల నాయకులు ఒరుగంటి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన రామాంజమ్మ మృతి చెందడం కుటుంబ సభ్యులకు తీరంలోని సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ఒరుగంటి వెంకటరెడ్డి వ్యక్తిగతంగా 5000 రూపాయలు, మాజీ సర్పంచ్ జీనుకుంట్ల శ్రీనివాస్ గౌడ్ 5000 రూపాయలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల నాయకులు ఒరుగంటి వెంకటరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదగిరి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, వడ్డేమోని యాదయ్య, రాములు శీను పవన్ ఈ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు..



**దౌల్తాబాద్, జులై 10,ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలుచేవట్టినట్లు కొడంగల్ సబ్ యూనిట్ అధికారి పకీరప్ప తెలిపారు. గురువారం నాడు బొంరాస్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల చెట్టుపల్లి తండాలో ఆరోగ్య సిబ్బందితో కలిసి తాండ ప్రజలకు దోమలు, వాటి ద్వారా వచ్చే ప్రాణాంతకమైన వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, పచ్చ జరం, మెదడువాపు, బోధ వ్యాధి, మొదలగు వాటిపై అవగాహన కల్పించారు.దోమలువ్యాప్తి చెందకుండా వాటి నివాస స్థావరాలు, దోమలు కుట్టకుండా ఎటువంటి జాగ్రత్త తీసుకోవాలి అనే అంశాల ఎ ప్రజలకు వివరిస్తూ ప్రతిశుక్రవారం పొడి దినముగా పాటించాలని. ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని వ్యక్తిగత పరిశుభ్రత ను పాటించాలని సూచించారు.
పరిశుభ్రత తోనే వ్యాధుల ఎ అరికట్టవచ్చని తెలిపారు. మురికి కాలువలలో గ్రామపంచాయతీ సిబ్బంది సాయంతో దోమలనివారణ మందుల ఎ పిచికారి చేయించారు. ఆరోగ కార్యకర్తషాహిదాబేగం,హెల్త్‌కోఆర్డినేటర్‌విజయలక్ష్మి,ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు.

# గురువుల సేవలు వెలకట్టలేనివి



**బిజెపి రాష్ట్రష కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద రావు**

**కుల్కచర్ల,జులై 10, ప్రభాతవార్త :** జ్ఞానం నైతికత ధర్మమార్గాన్ని చూపించే గురువుల సేవలు వెలకట్టలేమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో గురుపూజ కార్యక్రమాన్ని నిర్వహించి పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయుల ఎ ఆయన ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన ప్రహ్లాద రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మహత్తయ్య, పరంధాములు, దాస్, రామచంద్రయ్య ల ఎ సన్మానించడం సంతోషంగా ఉందని అన్నారు. గురుపూజోత్సవం గురించి ఆయన వివరిస్తూ ప్రపంచానికి అష్టాదశ పురాణాల ఎ అందించిన మహర్షి మానవ జీవన విలువల ఎ మహోన్నతంగా గీత రూపంలో అందించిన దేవర్షి, సనాతన ధర్మవారధి సాంస్కృతిక వికాస సారధి వేదాల ఉపనిషత్తుల సారాన్ని పురాణాలుగాఅందించిన ఆదిగురువు వ్యాసభగవా నుల జన్మదినం గురు పూర్ణిమని తెలిపారు. అజ్ఞానాన్ని తొలగించి ధ్యాన మార్గంలో ముందుకు నడిపించే జ్ఞానదాత గురువు అని అలాంటి గురువుల ఎ గౌరవించుకోవడం మన బాధ్యత అని అన్నారు. నిత్యం గురువుల ఎ స్మరిస్తూ గురు బ్రహ్మా గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ త్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః శ్లోకాన్ని పఠించాలని ఆయన సూచించారు.బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజయ్య, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి, చౌడపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గసభ్యులు బందెయ్య, మండల ఉపాధ్యక్షుడు కొండాఅంజి,ప్రధాన కార్యదర్శి హ ఎమంతు,బిజెపికార్యకర్తలు పాల్గొన్నారు.

**షాబాద్‌లో..**



**షాబాద్,జులై10, ప్రభాతవార్త:** శ్రీచైతన్య హైస్కూల్‌లో ఘనంగా గురుపూజోత్సవ దినోత్సవంనిర్వహించారు. వ్యక్తి వికాసానికి, సామాజిక అభివృద్ధికి ఉపాధ్యాయుని పాత్ర ఎంతో దోహదపడుతుందని ఆధ్యాత్మిక వేత్త ఆశారాం బాపూజీ ఆశ్రమం ప్రధాన వక్త కటికల శ్రీశైలం అన్నారు. వ్యాస పూర్ణిమ పర్వదినము పురస్కరించుకొని మండల పరిధిలోని మండలం నాగర్ గూడా శ్రీ చైతన్య హై స్కూల్లో గురువారం పాఠశాల వ్యవస్థాపకులు కరస్పాండెంట్ సిద్దాపూర్ ప్రసాద్ తో వ ఘనంగా గురుపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ గురువు యొక్క విశిష్టతను తెలియజేశారు. విద్యార్థులకు క్రమశిక్షణ, గురువుల పట్ల గౌరవప్రదమైన భావం, సమాజంపై బాధ్యత ఉండేలా విద్య బోధన చేస్తున్నట్లు తెలిపారు.పిన్సిపాల్ శ్రీరాములు,ఇంచార్జ్ నరేందర్, ఉపాధ్యాయులుసఫియా,మధు,సమంతనాయక్,ప్రవీణ్,ప్రవళిక, అనురాధ, పాండు ,శిల్ప, తాహురా బేగం, పాల్గొన్నారు.

**నందిగామలో..**



**నందిగామ,జులై10,ప్రభాతవార్త :**నందిగామ మండలంలోని చేగూరు శ్రీ సాయినాధుని సన్నిధిలో గురువారం మాజీ ఎంపీపీలు ఎం ప్రియాంక, శివశంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అజ్ఞాన చీకటి నుంచి సమస్త మానవాళిని వెలుగుల వైపు నడిపించిన జగద్గురు వులందరికీ వారు గురుపౌర్ణమి శుభా కాంక్షలు తెలిపారు.
ఈ పవిత్ర దినం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు ఆకాంక్ష ంచారు. ఈ పూజల్లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజేత ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**పరిగి జులై 10 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో విజేత ఆస్పత్రిలో రెండు రోజుల క్రితం ఇద్దరు కవల పిల్లలను అబార్షన్ చేసి హత్య చేయడం జరిగిందని ఆరోపిస్తూ... జిల్లా అధికారులు వెంటనే భ్రూణ హత్య ,లింగ నిర్ధారణ (1994) చట్టాన్ని అనుసరించి కేసును సుమోటోగా స్వీకరించి విజేత ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ , పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. బుధవారం పరిగి మండలం, కాల్లాపూర్ తండాకు చెందిన గర్భవతి అయిన నందినికి, కుటుంబ సభ్యులకు తెలియకుండా అబార్షన్ చేశారనీ, కవల పసికందులను చంపేసారంటూ ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. కుటుంబ సభ్యులు హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలంటూ డిఎంహెచ్ఓ , పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పేద గర్భిణీ స్త్రీలకు మొదటి నెల నుండి 9వ నెల వరకు గర్భిణీలకు మాయమాటలు చెప్పి లక్షల్లో ఫీజులు దండుతున్నారంటూ, ఇలాంటి ఆసుపత్రులపై జిల్లా అధికారులు విచారణ చేపట్టాలని ప్రజా సంఘాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు..



**చేవెళ్ల,జులై10,ప్రభాతవార్త:** ఆర్టీసీబస్సు బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికీ గాయాలైన ఘటన శంకర్ పల్లి మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఉదయం 7 గంటల ప్రాంతంలో మోమిన్ పెట్ శంకరపల్లి రోడ్డుపై వికారాబాద్ డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు వికారాబాద్ నుంచి శంకర్ పల్లికి వస్తూ లక్ష్మారెడ్డిగూడ బస్టాప్ దగ్గర ఎదురుగుండా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు స్నేహితులు రావత్ (25) సమేహ (25) కిందపడి బస్సు తగిలి బలమైన గాయాలు కావడంతో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ లో చేర్పించినట్లు తెలిసింది.

## దేశ రక్షణ నిధికి రూ.2లక్షల విరాళం




రక్షణ నిధికి విరాళం అందజేసిన ఆర్బీఓఎల్ సంస్థ, సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి.

**తాండూరు, జూలై 10, ప్రభాతవార్త:** : భారత దేశ రక్షణ నిధికి యాలాల మండలంజుక్కెపల్లిపరిధిలోనిరాడికల్‌బయో ఆర్గానిక్స్ లిమిటెడ్(ఆర్బీఓఎల్) మరోసారి రూ.2లక్షల విరాళం అందజేశారు. పెహెల్గాం ఉగ్రదాడి తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు ఆర్బీఓఎల్ సంస్థ తరుపున సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రక్షణ నిధికి విరాళం అందిస్తున్నారు. ఇప్పటికే రెండు సార్లు ప్రతి నెల, మే నెలలో రూ.2లక్షలు, జూన్ నెలలో రూ.3లక్షల విరాళం అందించారు. తాజాగా గురువారం మరోసారి రక్షణ నిధికి రూ.2లక్షల విరాళాన్ని సంస్థ తరుపున అందజేసినట్లు సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. ఆర్బీఓఎల్ కర్మాగారం ఆదాయంలో ప్రతి నెల దేశ రకణ శాఖ నిధికి రూ.2లక్షల విరాళం అందజేస్తామని వెల్లడించిన విషయం తెలిసిందే. సంస్థ తరుపున రక్షణనిధికివిరాళంఅందజేయడంపట్లపలువరు ప్రశంసలు తెలుపుతున్నారు.

## విద్య నేర్పిన గురువులను మరువరాదు: వైఎస్ఆర్

**-సూర్యప్రకాష్‌కు సన్మానం**

**ఘట్‌కేసర్,జూలై 10, ప్రభాతవార్త:** విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఎప్పటికి మారువరాదని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని విశ్రాంత అధ్యాపకులు సూర్యప్రకాష్ దంపతులను గురువారం ఆయన శాలువాతో సన్మానించి పాదాభివందనం చేశారు.గురుపౌర్ణమి సందర్భంగా మాజీ ఎంపిపి తనకు ఇంటర్మీడియట్‌లో బయాలజీ బోధించిన సూర్యప్రకాష్ ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకొని సత్కరించి ఆశీస్సులు పొందారు. గురువు లేనిదే విజ్ఞానం లేదని గురుపౌర్ణమి రోజున సార్‌ను సన్మానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు గొంగళ్ల బాలేష్,వీరారెడ్డి, రవీందర్‌రెడ్డి,నరేశ్,రమేశ్‌నాయుడు, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

## రైతు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోండి

**మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి**

**కొందుర్గు, ప్రభాతవార్త, జులై10 :** రైతు గుర్తింపు కార్డు కోసం ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి కోరారు. రైతు గుర్తింపు కార్డు ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వ్యవసాయానికి సంబంధించిన అన్ని సబ్సిడీలు పొందేందుకు అర్హత ఉంటుందని ఆయన వివరించారు. వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, సెల్ ఫోన్ తీసుకొని సమీప రైతు వేదికలకు వెళ్లి మండల వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద రైతు గుర్తింపు కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సురేష్ రెడ్డి కోరారు.

## షాబాద్ మండల ప్రత్యేక అధికారిగా మధుసూదన్



**షాబాద్,జులై 10 ప్రభాతవార్త :**షాబాద్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా వెటర్నరీ ఇంచార్జి అధికారిమధు సూదన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అన్నారు. మండల అభివృద్ధికి అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను ఎంపీడీవోఅపర్ణ,సీనియర్‌అసిస్టెంట్‌శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బందిమల్లేష్, శాలువా కప్పి సన్మానించారు

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు..



**దుద్యాల్,జులై10, ప్రభాతవార్త:** మండలంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని జ్ఞాన తపోవనంలో వేసిన పతాంజలి యోగాశ్రమానికి అనేక సంఖ్యలో భక్తులు తరలివచ్చి గురు మహర్షి యోగానంద స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఉదయం 6 గంటలకు శ్రీ మహంతేశ్వర స్వామి సంజీవని సమాధి దగ్గర దీపారాధన, ధ్వజారోహణం చేసి జ్ఞానతపోవనంలో గురువు మహర్షి యోగానంద స్వామి భక్తులను ద్దేశించి మాట్లాడుతూ గురువు అంటే అర్థము.. అవసరము.. దర్శనము. దైనందిక జీవనము..మంచి జ్ఞానము..సరైన నడవడిక.. సద్గుణములు..ఆత్మ.. పరమాత్మ. .నిశ్చలమనస్సు.. ఇంద్రియముల ఎ అదుపులో ఉంచుకొ నుట.. ఆధ్యాత్మిక చింతనల ఎ అలవర్చుకొ ఎటకు..అనిఅన్నారు. ప్రతిఒక్కరికి తప్పకుండా గురువు అవసరం ఉన్నదని అందరూ గురువు బాటలో నడిస్తే మీ జీవనంలో దుఃఖములకు, అనారోగ్యాలకు చోటుండదని పలు ఆధ్యాత్మిక విషయాలపై బోధించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురువు యొక్క ప్రవచనాలు విని అనంతరం అన్న ప్రసాదాల ఎ స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గురుపౌర్ణమి వేడుకలు..అన్నప్రసాద వితరణ

**ఘట్‌కేసర్, జూలై10, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌మున్సిపల్‌పరిధిలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు సాయి మందిరాలకు చేరుకొని బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఘట్ కేసర్‌లో హరిహారభవానిక్షేత్రం, ద్వారకానగర్,శివారెడ్డిగూడ, కొండాపూర్, ద్వారకానగర్, ఎన్ఎఫ్‌సీ నగర్, ఎదులాబాద్ తదితర చోట్ల గురు పూర్ణిమ ఉత్సవాలు భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు బాబాకు కాకడ హారతి, అభిషేకం, అర్చన, చందన హారతి తదితర పూజలు చేసి నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. శివారెడ్డిగూడలోని శ్రీశ్రీశ్రీ శిరిడిసాయిబాబ సంస్థానం ఆలయంలో చైర్మన్ కొంతం రాంరెడ్డి ఆధ్వర్యంలో బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం కాకడ హారతీ, బాబాకు పంచామృత అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.
మండల మాజీ రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, ఆలయ ఉపాధ్యక్షులు కొంతం నర్సింహ్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కడుపోల్ల మల్లేశ్, సుర్వి రవీందర్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, గడీల ప్రభాకర్‌రెడ్డి, బచ్చు శ్రావణ్‌కుమార్‌గుప్త, బొక్క సుధాకర్‌రెడ్డి, చందుపట్ల రాంరెడ్డిలు పాల్గొన్నారు. ఎదులాబాద్‌లో సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు చేసి భక్తులకు ఎముకె కొండయ్య, భాస్కర్ బాల్‌రాజ్‌ల ఆధ్వర్యంలో అన్నప్రసాదం అందజేశారు. ఆలయ చైర్మన్‌కాలేరు సురేందర్, కీసరగుట్ట డైరక్టర్ సామల అమరేందర్, జైనవీన్,సామల నవీన్,చిత్తరంజన్,ఎదుగని శ్రీరాములు, పొత్కని మల్లిఖార్జున్‌రాజు పాల్గొన్నారు.

## రక్త దాతలే ప్రాణదాతలు

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కడ్తాల్, జూలై 10, ప్రభాతవార్త:**లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలోకడ్తాల్‌మండల కేంద్రంలో మిల్క్ చిల్లింగ్ సెంటర్ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్‌జన్మదిన సందర్భంగా పూలమాలలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి శ్రీనివాస్ గౌడ్ కు, కార్యకర్తలకు తినిపించారు. ఆయన స్వగ్రామమైన మైసిగండి గ్రామంలోపలుసామాజిక సేవా కార్యక్రమాలతో పాటుఆయా ప్రభుత్వ పాఠశాలలో మొక్కలను నాటారు. అదేవిధంగా గురుపౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి మైసిగండి మైసమ్మ తల్లిఆలయంలో శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత, నరసింహ, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిచ్చ నాయక్, బిక్య నాయక్, గుడురు శ్రీనివాస్ రెడ్డి ,చందోజీ, గంప శ్రీను,జోహార్ లాల్, కుటుంబసభ్యులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత బస్సు సదుపాయం కల్పించాలి

**కొందుర్గు,ప్రభాతవార్త,జులై10:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 26 వేలకు పై ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత బస్సు సదుపాయం కల్పించాలని కోరుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కమిటీ సభ్యులు కొందుర్గు డిప్యూటీ తహసీల్దార్‌కు విజ్ఞాపన పత్రం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారని, వారిలో 60 శాతం మంది విద్యార్థులు దూర ప్రాంతాల నుండి వ్యయప్రయాలకోర్చి పాఠశాలలకు వస్తుంటారని, అలాంటి విద్యార్థులకు ఉచితంగా బస్సు సదుపాయం కల్పిస్తే వారు మరింత మెరుగైన విద్యను నేర్చుకుంటారని వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పెంటయ్య, డప్పు రవీందర్, రాములు, సంజీవ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి భవన నిర్మాణాలకు భూమి పూజ..



**దౌల్తాబాద్, జులై 10,ప్రభాతవార్త:**

సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్‌రెడ్డి అన్నారు.గురువారంరోజు దౌల్తాబాద్ మండల కేంద్రంలో మూడవ,నాల్గవ సెంటర్లకు సంబంధించిన అంగన్వాడి భవనాల నిర్మాణాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడి వెంకట్‌రెడ్డి,జంగం వీరన్న,మాజీ ఎంపీటీసీ మంజులదస్తప్ప మాట్లాడుతూ...పేదల సంక్షేమం కోసం ఒకనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలను నెలకొల్పడం జరిగిందని రాష్ట్ర అవతరణ తర్వాత వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వంలో అంగన్‌వాడీలను నీర్వీర్యం చేశారని కనీస వసతులులేక పిల్లలు ఎంతో ఇబ్బంది గురయ్యారని విలువైన సరుకులు సైతం త్వరగా పాడైపోయాయని, ఇట్టి సమస్యను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డికి తెలియజేయగానే వెంటనే రెండు భవనాలకు 40 లక్షల నిధులు మంజూరు చేశారని,మిగిలిన నాలుగు భవనాల నిర్మాణానికి మరింత నిధులు సమకూరుస్తామని తెలపడం జరిగిందని అన్నారు.దౌల్తాబాద్ మండల అభివృద్ధికి ఎల్లప్పుడు తమ వంతు సహకారం ఉంటుందని నాయకులు అన్నారు. పంచాయతీరాజ్ ఏఈ నాగెందర్,కురుమని కృష్ణ,వల్గిగిరి ఆశప్ప,మల్కయ్య గౌడ్,శేఖర్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి



**షాబాద్, జులై 10,ప్రభాతవార్త:** విద్యుత్ ఘాతంతో పాడి ఆవు చెందిన సంఘటన షాబాద్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో గురువారంచోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన కావలి రవీందర్ తన పాడి ఆవును వ్యవసాయ పొలంలో మేత మేపుతుండగా, పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమీపంలోకి వెళ్ళింది. దీంతో విద్యుత్ త్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష రూపాయల విలువ చేసే ఆవు మృతి చెందడంతో రైతు విలపించాడు. తనకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరాడు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే శంకర్

## ఎమ్మెల్యే సొంత నిధులతో అంగన్‌వాడీకి మరమ్మతులు

**షాద్‌నగర్,ప్రభాతవార్త, జులై10 :**

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుఅంగన్‌వాడీ కేంద్రాన్ని తాజాగా పరిశీలించగా శిథిలావస్థలో ఉండడాన్ని గమనించి మరమ్మతులు చేయించేందుకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా గురువారం ఎమ్మెల్యే తన సొంత నిధులతో స్థానిక కాంగ్రెస్ నాయకులు అంగన్‌వాడీ కేంద్రం ఫ్లోరింగ్ పనులు ప్రారంభించారు. దీంతో స్థానికులు, అంగన్‌వాడీ విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, సీడీపీవో ఉదయ, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, రఘుమారెడ్డి, అశోక్, నీరటి వాసు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



ఫ్లోరింగ్ పనులు పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు